మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో వెల్లంకి గ్రామపంచాయతీ బొడ్డపాలెం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్త తోనంగి నరసింహ రెడ్డి (జానీ) వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆనందపురం మండల ఉపాధ్యక్షులు గొలగాని గోవింద్ బాలు, సర్దార్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామ పంచాయతీ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆర్థిక సహాయంతో మృతుడు కుటుంబానికి 50 వేలు రూపాయలు నగదును అందించారు. కార్యక్రమంలో తమ్మిన అప్పలరాజు, మూర్తి, నాని, గోవింద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండగ

సర్వం సిద్ధం చేసిన అధికారులు
లబ్ధిదారులకు ఇంటి వద్దే పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: గడిచిన మూడు నెలల్లో పింఛన్ల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పడరాని పాట్లు పడ్డారు. ఎన్నికల సందర్భంగా బ్యాంకుల్లో పింఛన్లు వేయడంతో మండుటెండల్లో బ్యాంకుల చుట్టూ తిరిగి అనేకమంది లబ్ధిదారులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. రాష్ట్రంలో కొత్తగా కొలువుతీరిన కూటమి ప్రభుత్వం నేటి నుండి పింఛన్ల పెంపుతో ఇంటివద్ద పంపిణీ చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65 లక్షల 18 వేల 496 మంది లబ్ధిదారులకు రూ.4408 కోట్ల రూపాయలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సామాజిక పింఛనుదారుల భద్రతను తమ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని, వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడమే తక్షణ కర్తవ్యంగా భావించి ముందడుగు వేసి సోమవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్టు అధికారం చేపట్టిన తొలి నెలలోనే పెంచిన ఫించన్ వెయ్యి రూపాయలు కలిపి 4 వేల రూపాయలు అందజేస్తున్నామన్నారు. అలాగే ఏప్రిల్ నుంచే ఇస్తామన్న హామీ మేరకు ఆ మూడు నెలలు బకాయిలు కూడా ఇస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. దివ్యాంగులకు ఒకేసారి 3 వేలు పెంచామని, జులై నుంచి 6 వేల చొప్పున పెంచిన పింఛన్ అందజేయనున్నట్లు తెలిపారు. పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల రూపాయల అదనపు భారం పడనుంది. గడిచిన మూడు నెలలకు పెంపును వర్తింపజేయనుండటంతో మరో 1,650 కోట్లు అదనంగా అందజేయనున్నారు.

ఇక నుండి ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ

జీవీఎంసీ పరిధిలోని 1,46,930 మంది పెన్షన్‌దారులకు సోమవారం రూ.100.91 కోట్లు పంపిణీ చేసేందుకు జీవీఎంసీ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం బ్యాంకులు సెలవు కావడంతో శనివారమే పెన్షన్ల పంపిణీకి అవసరమైన డబ్బును బ్యాంకుల నుంచి విత్‌డ్రా చేయాలని సంబంధిత కార్యదర్శులను అధికారులు ఆదేశించారు. వార్డు సచివాలయ కార్యదర్శులు తమకు కేటాయించిన పెన్షన్‌దారుల ఇళ్లకు ఒకటో తేదీ ఉదయాన్నే వెళ్లి పెన్షన్ అందజేయనున్నారు. జోన్-1 (భీమిలి) పరిధిలో 8,722 మందికి రూ.5,97,89,500, జోన్-2 (మధురవాడ) పరిధిలో 20,378 మందికి రూ.13,99,07,500, జోన్-3 (ఆశీల్‌మెట్ట) పరిధిలో 15,389 మందికి రూ.10,61,27,00, జోన్-4 (సూర్యాబాగ్) పరిధిలో 16,014 మందికి రూ.11,03,99,500, జోన్-5 (జ్ఞానాపురం) పరిధిలో 27,424 మందికి రూ.18,84,77,000, జోన్-6 (గాజువాక) పరిధిలో 32,179 మందికి రూ.22,09,25,500, జోన్-7 (అనకాపల్లి) పరిధిలో 10,057 మందికి రూ.6,84,500, జోన్-8 (పెందుర్తి) పరిధిలో 16,767 మందికి రూ.11,51,68,000 అవసరమని ఆయా జోనల్ కమిషనర్లు నివేదికలు సమర్పించారు. అలాగే విశాఖ జిల్లా పరిధిలోని పెందుర్తి మండలంలో 8,113 మందికి రూ.5,24,79,500, పద్మనాభం మండలంలో 8,821 మందికి రూ.5,97,92,000, ఆనందపురం మండలంలో 6,191 మందికి రూ.4,11,93,000, పెందుర్తి మండలంలో 4,241 మందికి రూ.2,78,96,000 పెన్షన్ కింద పంపిణీ చేయనున్నారు. ఎన్టీఆర్ పేరుతో 'ఎన్టీఆర్ భరోసా పథకం'గా సామాజిక భద్రత పింఛన్లు ఇకపై ప్రజల ఇంటి వద్దే పంపిణీ చేస్తామని యూసీడీ ఇన్చార్జి పీడీ ఫణిరాం స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద పింఛన్లను అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితోపాటు ఇతర శాఖలకు చెందిన క్షేత్రస్థాయి ఉద్యోగులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించారు.

నేటి నుంచి సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు

విశాలాంధ్ర - మల్కాపురం: మురళినగర్ బి.వి.ఆర్ గ్రాండ్ హాలులో సోమవారం నుంచి నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలను జయప్రదం చేయాలని సీపీఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ పిలుపునిచ్చారు. అచ్చి నాయుడు తోటలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్ల కేటాయింపులో గత వైసిపి ప్రభుత్వం అర్హులైన వారిని తొలగించిందని, ఇప్పుడు టిడిపి ప్రభుత్వం వారు అర్హులైన వారిని గుర్తించి వెంటనే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే ప్రజాధనం మట్టిపాలు అయిపోతుందని, ఈ ప్రభుత్వం వారు నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను వెంటనే ఇవ్వాలని అన్నారు. రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని, అన్న క్యాంటీన్లు త్వరగా ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు, నూనెల సూరిబాబు, జిల్లా సమితి సభ్యులు గెండ అప్పారావు, గోపి, ఆటో స్టాండ్ నాయకులు వీరి నాయుడు, జగ్గారావు, శ్యామ్, ఓబు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: కూటమి నాయకులను కలుపుకొని సోమవారం ఉదయం 6:00 గంటలకు సచివాలయం సిబ్బంది ఇంటింటికీ చేపట్టే పింఛన్ పంపిణీని విజయవంతం చేయాలని 75వ వార్డు టీడీపీ నేతలు కోరారు. 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజలకు, ఫించన్‌దారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు,దొమ్మేటి పెరుమాళ్, జన సేన అద్యక్షులు కోన చిన అప్పారావు ,తెలుగుదేశం నాయకులు శ్రీమునిరి శ్రీనివాస రావు,ములకలపల్లి పెంటయ్య, గోక్యాడ ముత్యాలు, పెద్దాడ సోము నాయుడు ఊరుకుటీ అప్పారావు, టేకేటి అప్పారావు మొల్లి, రమణ బస అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి రాజశేఖర్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం స్టీల్ ఇంటక్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వమత పూజలు చేసిన అనంతరం కార్యకర్తలు, నాయకులు, ఉక్కు అధికారులు, అభిమానులు గజమాల వేశారు. అనంతరం రాజశేఖర్ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. కార్మిక సంక్షేమంపై నిరంతరం పోరాడే మంత్రి రాజశేఖర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కెఎస్ఎన్.రావు, విశ్రాంత అధికారుల సంఘం అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు, నాయకులు కారు రమణ, బీఎన్.రాజు, డి.సత్యారావు, బి.మురళీరాజు, మంత్రి శంకర్నారాయణ, మంత్రి గోపినారాయణ, బొట్ట అప్పలస్వామి, ప్రగడ వేణుబాబు, గొందేశి మహేశ్వరరావు, జీవీ.సుబ్బయ్య, సంపూర్ణం, గొపిశెట్టి వెంకటరావు, మింది దేముడు, డి.యల్లాజీ, ఆర్.జగదీష్కుమార్, ఎంఎస్ఆర్. ప్రసాద్, కొమ్ము ప్రసాద్, గంట్యాడ గురుమూర్తి, గొందేశి రాము పాల్గొన్నారు.

నీట్ లీకేజీపై చంద్రబాబు, పవన్, జగన్ మౌనం వీడాలి

విశాలాంధ్ర - పెందుర్తి: 2024 నీట్ ప్రవేశ పరీక్ష పత్రం లీకేజీపై ఏపీ పాలకులు చంద్రబాబు, పవన్, జగన్ మౌనం వీడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 39 వేల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయంలో చంద్రబాబు, పవన్, జగన్ మౌనం అంగీకారం కాదని, ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ - వన్ ఎగ్జామ్ విఫల ప్రయోగంగా మారిందని, భారత దేశం వంటి అతి పెద్ద విశాల దేశంలో ఈ విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని, వచ్చే విద్య సంవత్సరం నుంచి నీట్ ను ఎత్తివేయాలని కోరారు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పరీక్షలు నిర్వహించుకోవాలని, సామాజిక న్యాయానికి, అభ్యర్థులకు, పేదలకు, గ్రామీణ విద్యార్థులకు ఈ నీట్ వలన ఎంతో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాంతీయ ఆసుపత్రులలో రోగులకు భాష సమస్య కూడా వస్తుందని తెలిపారు. స్థానిక భాషలలో ప్రావీణ్యం కలిగిన విద్యార్థులు ఉన్నట్లయితే రోగులకు భాష సమస్య కూడా తలెత్తకుండా ఉంటుందని అన్నారు. నూతన ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏ ఒక్కరికి ఏ అన్యాయం జరగదని రోజూ ఎమ్మెల్యే దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు చెబుతున్నందున ఈ విషయంపై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ విద్యార్థులు గురించి ఏ ఒక్క పెద్ద మేధావులు స్పందించడం లేదని, దేశంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, రాష్ట్రంలో పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి మాత్రమే పరీక్ష పత్రం లీకేజీపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.

అంకిత భావమే మన లక్ష్యం: ఉక్కు రిటైర్డ్ డి.జి.ఎం శంకర్

విశాలాంధ్ర - గాజువాక: అంకిత భావమే మన లక్ష్యమని స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ డి.జి.ఎం, తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం పూర్వ అధ్యక్షులు సి.హెచ్.శంకర్ అన్నారు. ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉక్కునగరంలో నిర్వహించిన సి.హెచ్ శంకర్, ఉమా దంపతుల ఆత్మీయ సమావేశానికి శంకర్ గౌరవ అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంస నీయమని కొనియాడారు. సంఘం ప్రతినిధులు సంఘం బలోపేతానికి కృషి చేస్తూనే, మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంఘం చీఫ్ అడ్వైజర్ ఎన్.వీరేశం మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో మన సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సంఘం అధ్యక్షులు ఎన్.కుమార స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, ప్రతినిధులు ఎం.కె.వి.ఆర్ మోహన్‌రావు, బి.వెంకటేశ్వర్లు, ఎన్. నర్సింగరావు, జి.మల్లేశం, టి.ప్రభాకర్, జె.శ్రవణ్ కుమార్, వేణు గోపాల్, అర్జున్ కుమార్, బాలాజీ, శివాజీ పాల్గొన్నారు. కార్యక్రమంలో బాగంగా సీ.హెచ్, ఉమా దంపతులను సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

టైపిస్టు ప్రతిభా భారతి సేవలు ప్రశంసనీయం

ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సమాచార పౌర సంబంధాల శాఖలో పని చేసిన టైపిస్టు జి.ప్రతిభా భారతి సేవలు ప్రశంసనీయమని ఆ శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ అన్నారు. అంకితభావంతో పని చేశారని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విశిష్ట సేవలందించారని గుర్తు చేశారు. పని వేళలతో సంబంధం లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకు సేవలందించారని, ఎన్నో ముఖ్య సంఘటనల్లో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో 28 సంవత్సరాల పాటు సేవలందించి ఆదివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా స్థానిక సమాచార పౌర సం బంధాల కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. జోన్ - 1లో పని చేస్తున్న ఉన్నతాధికారులు, కింది స్థాయి సిబ్బ ంది కార్యక్రమానికి హాజరై ప్రతిభా భారతి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం దుశ్శాలువాలు, పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. జ్ఞాపికలు బహుకరించారు.

డ్రైవర్ అలీకి సత్కారం...

విశాఖపట్టణం సమాచార పౌర సంబంధాల కార్యాలయం, ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరింగ్ కార్యాలయ పరిధిలో సుదీర్ఘ కాలం పని చేసి జిల్లాల పునర్విభజన సమయంలో అనకాపల్లి బదిలీపై వెళ్లిపోయిన డ్రైవర్ ఎస్.కె. అలీ 42 ఏళ్ల సేవల అనంతరం ఆదివారం పదవీ విరమణ చేశారు.

గౌరవ సూచకంగా విశాఖ సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాల యంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. జోన్ - 1లో పని చేస్తున్న ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో భాగస్వా మ్యమై అలీని దుశ్శాలువాలు, పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. జ్ఞాపికలు బహుక రించారు. సమాచార శాఖలో ఆయన అందించిన సేవలను అధికారులు, సిబ్బంది కొనియా డారు. కార్యక్రమంలో విజయనగరం సహాయ సంచాలకులు డి.రమేష్, విశాఖ డీఐపీఆర్వో ఎస్.వి.రమణ, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఎ.బాబ్జి, విశ్రాంత ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ పి.వెంకటప్పారావు, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ సీహెచ్.మల్లికార్జునరావు, సమాచార పౌర సంబంధాల శాఖ డివిజనల్ పీఆర్వోలు డి.నారాయణరావు, జి.రవికుమార్, సహాయ సమాచార ఇంజనీర్ సీహెచ్.బాలాజీ, ఏవీఎస్ కె.వెంకటరావు, పార్వతీపురం డివిజనల్ పీఆర్వో ఐ. శ్రీనివాసరావు, విశ్రాంత డివిజనల్ పీఆర్వో డి.సాయిబాబా, విశాఖ ఆర్జేడీ, డీడీ, డీఐపీఆర్వో కార్యాలయాల సిబ్బంది, ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, జోన్-1 పరిధిలోని ఆయా జిల్లాల అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం: ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా కమిటీ సమావేశం ఎన్ఏడీ జంక్షన్ శాంతి నగర్ హమ్మీ భవనంలో జరిగింది. రాష్ట్ర సంఘం కోశాధికారి సత్యనారాయణ రాజుకి సంతాపం తెలిపి ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ ఎఐసిసి నిర్ణయాలు వివరించారు. జిల్లా అధ్యక్షుడు కె దీనబంధు రాష్ట్ర కమిటీ వివరాలు తెలిపారు. తరువాత కొత్తగా విజయం సాధించిన పార్లమెంట్ సభ్యులకు ఇపియస్ పెన్షనర్ల డిమాండ్‌లపై మెమోరాండంలు సమర్పించాలని ఆగష్టు 6,7,8 తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలలో విశాఖ నుండి ఎక్కువ మంది పాల్గొనాలని నిర్ణయించారు. అలాగే ఢిల్లీ వెళ్ళేవారికి ఫండ్ కలెక్ట్ చేసి ఒక ప్రక్క రైల్వే ఛార్జీ ఇవ్వటానికి నిర్ణయించారు.

ఎక్కువ సభ్యత్వం చేయించిన బాబాజీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ కే హుస్సేన్, అద్యక్షులు కె.దీనబందులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయి ద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ సంపెంగలతో అర్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలో వేదికపై అధిష్టింపజేసి వేద మంత్రాలు నాథ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా స్వామివారి నేత్ర పర్వముగా నిత్యకల్యాణం జరిగింది.

గంటా నాయకత్వంలో అభివృద్ధి పరుగులు

విశాలాంధ్ర - భీమిలి: ఎమ్మెల్యేగా గెలుపొంది నెలరోజులు కూడా పూర్తికాకముందే జీవీఎంసీ ఒకటవ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి పూర్తి చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి టిడిపి పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ అభినందనలు తెలిపారు. ఒకటో వార్డు పరిధిలోని చిట్టివలస శ్మశాన వాటిక గతంలో గంటా శ్రీనివాసరావు హయాంలోనే కాంపౌండ్ వాల్, మెయిన్ గేట్లు వేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మరల ఆయన గెలుపొందిన నెలరోజుల్లోనే 18 లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేయడం జరిగిందని దీంతో కొత్తపేట, సంతపేట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా త్వరలో ప్రారంభం కానున్న అన్నా క్యాంటీన్ మరమ్మతులు నిమిత్తం 16 లక్షల రూపాయలు శాంక్షన్ చేసి పనులు ప్రారంభించారని, అలాగే తగరపువలసలో ఉన్న మెయిన్ డ్రైన్స్ (పెద్ద కాలువలు) పూడికతీత నిమిత్తం 14 లక్షల రూపాయలు, కొండపేట వాటర్ ట్యాంక్ దరి 16 లక్షల రూపా యలతో చిల్డ్రన్ పార్కు నిమిత్తం సాంక్షన్ చేసి పనులు ప్రారంభించారన్నారు. గెలుపొందిన నెలరోజుల్లోనే ఇంత త్వరితగతిన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన భీమునిపట్నం ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావుకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల ప్రయోజనాలే ముఖ్యం: మంత్రి రాజశేఖర్

విశాలాంధ్ర - గాజువాక : కార్మికుల ప్రయోజనాలే తమకు ప్రధానమని ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి, స్టీల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం ఉక్కు నగరం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ ఐఎన్‌టీయూసీతోనే సాధ్యం అన్నారు. జాతీయ స్థాయిలో యూనియన్ అందించిన సేవలను ఈ సందర్భంగా రాజశేఖర్ గుర్తు చేశారు. తమకు రాజకీయాలు ప్రధాన అంశం కానే కాదని స్పష్టం చేశారు. కార్మిక సంక్షేమం లక్ష్యంతో యూనియన్ ముందుకు సాగడం పరంపరగా వస్తున్న మౌలిక సూత్రం అని, అదే అజెండాగా పనిచేయడం తమ ముందున్న కర్తవ్యం అని నొక్కి చెప్పారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యాచరణ అవసరమని చెప్పారు. ఆ దిశగానే యాక్షన్ ప్లాన్ ఉంటుందని తెలిపారు. గతంలో చూస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వాలు పాలనలో ఉన్న, కార్మికుల ప్రయోజనాలను సాధించడంలో యూనియన్ తమదైన పాత్రను పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా యూనియన్ అదే పాత్రను పోషిస్తుందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా తాము వెళుతున్నామని తెలిపారు. ట్రేడ్ యూనియన్ ల పాత్ర వాటి స్వరూప స్వభావాలకు అనుగుణంగానే ఉంటుందని అన్నారు. సిద్ధాంత పరమైనటువంటి విషయాలకు లోబడి కార్మికుల ప్రయోజనాల కోసం పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి రాజశేఖర్ జన్మదిన పురస్క రించుకొని నాయకులు, శ్రేణులు, అభిమానులు, విఎస్పి అన్ని విభాగాల నుంచి కార్మిక నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కక్ కట్ చేసి పుట్టిన రోజును సందడిగా నిర్వహించారు. మీడియా సమావేశంలో స్టీల్ ఐఎన్‌టీయూసీ నేతలు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల సాయి రవీంద్ర స్కూల్‌లో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా సుమారు 60 మందికి శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో కంటి ఆపరేషన్ చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా అవసరమైన వారికి 30000/- రూపాయల విలువ గల 100 మందికి ఉచిత కంటి అద్దాలను గంటా శారదమ్మ ఆర్థిక సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ కంటి అద్దాలను గంటా శారద హెల్పింగ్ హేండ్స్ సభ్యులు గంటా శారద సోదరుడు శ్రీ జీవన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, సాయి రవీంద్ర స్కూల్ ప్రిన్సిపాల్ సతీష్, పోతిన సాయికుమార్, నీలాపు శంకరెడ్డి, ఎంపి సత్యనారాయణ, జిచిన్న, ఎన్.నాగేశ్వరావు, ఎన్.శేషు, ఎం.నర్సింగ్, తదితురులు పాల్గొన్నారు.



IN THE HONOURABLE COURT OF THE DISTRICT CONSUMER COMMISSION AT SRIKAKULAM.
P.P. No.35/2023 IN C.C. 18 / 2023

BETWEEN:
Balijepalli Venkata Ramanamurthy, Alias Kondababu .... Complainant
AND
R1 Sagi Appala Narasimha Raju
R2 Kothakota Yoganand .... Opposite Parties

To
R1. Sagi Appala Narasimha Raju, Managing Director, Sai Satya Township, Rams Plaza, D.No.43-11-SP-16, Railway New Colony, Visakhapatnam City and District.

NOTICE

Please take Notice that the above P.P. No.35/2023 IN C.C.18 / 2023 for the purpose of Payment as per the Court Order. The above matter Stands posted on 12-07-2024 for your appearance before the Hon'ble District Consumer Forum, therefore you are hereby directed to appear before the honourable court on 12-07-2024 at 10.30 a.m. either in person or through an advocate, failing which the matter will be decided in your absence.

by Court Order
Sampathirao Vasudeva Rao, Advocate
Srikakulam. Cell: 9440513541

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి : 2
సోమవారం 1, జూలై, 2024

'నువ' డైమండ్ కలెక్షన్ పరిచయం చేసిన మలబార్ గోల్డ్, డైమండ్స్

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్ యూఏఈలో జరిగిన ఒక గ్రాండ్ ఈవెంట్లో 'నువ' పేరుతో తమ సరికొత్త వజ్రాభరణాల సేకరణను ఆవిష్కరించారు. ప్రఖ్యాత భారత సినీ నటి కరీనా కపూర్ ఖాన్ ఈ 'నువ' కలెక్షన్ను ఆవిష్కరించారు. కాలాతీత గాంభీర్యానికి పేరు గాంచి, 'నువ' సేకరణకు ప్రతిబింబంగా నిలిచే కరీనా, ఈ సేకరణల ప్రారంభానికి అంబాసిడర్ పరిపూర్ణత చేకూర్చారు. ఇకపై భారతదేశంలోని అన్ని షోరూముల్లో 'నువ' సేకరణ అందుబాటులో ఉన్నాయి. యూఏఈ లోని మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూములో అధికారికంగా ప్రారంభించిన తర్వాత, లోని మలబార్ షోరూములో ఈ సరికొత్త కలెక్షన్ను జూన్ వ తేదీన కస్టమర్లు, శ్రేయోభిలాషులు మలబార్ మేనేజ్ మెంట్ టీమ్ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించబడుతుంది. ఈ ఆవిష్కరణ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ, "ప్రకృతి మరియు మహిళల అలుపెరగని స్ఫూర్తి, ఈ రెండింటినీ వేడుకగా జరుపుకునే 'నువ' సేకరణ పరిచయం చేయడం మాకు చాలా గర్వంగా ఉంది. ఈ సేకరణలోని ప్రతి భాగం అపారమైన శ్రద్ధ మరియు ఖచ్చితత్వంతో రూపొందించబడింది. ఇది ప్రకృతి యొక్క క్లిష్టమైన అందాన్ని మరియు మహిళల మనోభావాలను ప్రతిబింబిస్తుంది. 'నువ' సేకరణకు సంపూర్ణ ప్రతిబింబంలా నిలబడే కరీనా కపూర్ ఖాన్ ఈ సేకరణ ప్రారంభించినందుకు మాకు గౌరవంగా ఉంది' అన్నారు. నేటి మహిళలకు, శ్రేష్ఠత పట్ల వారి నిబద్ధతకు, ప్రకృతి సౌందర్యాన్ని స్త్రీ సాధికారతను జరుపుకోవడానికి నిదర్శనంగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ యొక్క 'నువ' సేకరణ నిలుస్తుంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ లోని అన్ని వజ్రాభరణాల మాదిరిగానే, నువ సేకరణలు కూడా బాధ్యతాయుత మూలాల నుండి సేకరి ంచబడిన సహజ వజ్రాలు, ఇవి పరీక్షించబడిన మరియు ధృవీకరించబడినవి, 100 శాతం మార్పిడి విలువతో, 100 శాతం పారదర్శకతతో, బైబ్యాక్ గ్యారెంటీ వంటి మలబార్ వాగ్దానాల హామీతో లభిస్తున్నాయని చెప్పారు.

పింఛన్ల పంపిణీలో కూటమి నేతలు భాగస్వామ్యం అవ్వాలి

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జీవీఎంసీ 1వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో వార్డు నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా భీమిలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొప్పల ప్రభావతి రమేష్ విచ్చేశారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి సచివాలయం పరిధిలో జరిగే పెన్షన్లు ఇచ్చే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు యూనిట్ ఇంచార్లు, బూత్ ఇంచార్లు, కార్యకర్తలు అభిమానులంతా పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం టీఎన్టీయూసీ అధ్యక్షులు మద్దెల దేవుళ్ళు, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చిలక నర్సింగరావు, భీమిలి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు నరవరామారావు, జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ ఉపాధ్యక్షులు దొంతల పైడ్రాజు, సీనియర్ నాయకులు సరగడ నరసింహారావు, ఎర్నింటి వెంకటరమణ, తాటిపూడి అప్పలరాజు, ఎర్నింటి సత్తిబాబు, ఫస్ట్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు, బీసీ సెల్ అధ్యక్షులు దొంతల సూర్య, యూత్ ప్రధాన కార్యదర్శి దండి వెంకటేష్, యూత్ నాయకులు తమ్మిన శ్రీను, విశాఖ పార్లమెంటరీ తెలుగు యువత సెక్రెటరీ పిల్ల రాజేష్, సీనియర్ నాయకులు కోసూరి రాంబాబు, యువ నాయకుడు పందిరి తారకేష్, నామాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విషం తాగిన ఇద్దరు బాలికలు

కేజీహెచ్‌లో ఒకరు మృతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగర పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో వరుసకు అక్క చెల్లెలు ఆయన ఇద్దరు బాలికలు విషం సేవించారు. వీరిలో ఒక బాలిక ఆదివారం ఉదయం మృతి చెందగా, మరో బాలిక కెజిహెచ్‌లో చికిత్స పొందుతోంది. కెజిహెచ్ వద్ద వీరి బంధువులు మీడియాకు తెలిపిన సమాచారం ప్రకారం ధూళి పైడితల్లి, ధూళి రాము అన్నదమ్ములు. విజయనగరం జిల్లా, దత్తి రాజేరు మండలం చినకాదకు చెందినవారు. ఉపాధి కోసం వీరు నగరానికి వచ్చి గత కొంతకాలంగా ఇక్కడే ఉంటున్నారు. ధూళి పైడితల్లి కుమార్తె ధూళి సుశీల (17), ధూళి రాము కుమార్తె, ధూళి కళ్యాణి (14) అను ఇద్దరు బాలికలు వరుసకు అక్క చెల్లెలు. వీరిలో సుశీల మద్దిలపాలెం చైతన్య నగర్‌లో నివసి స్తుండగా, ఆమె శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గురుద్వారా సమీ పంలోని సిక్కు దేవాలయం ప్రాంతంలో విషం సేవించింది. ప్రాణాపాయంలో ఉన్న ఆమెను, స్థానికులు గుర్తించి కెజిహెచ్‌కు తరలించారు. ఆమెకు వరుసకు సోదరి అయిన కళ్యాణి సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్ లో నివసిస్తుంది. ఆమె కూడా శనివారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో,ఇంటి వద్ద ఉండగా విషం సేవించింది. బంధువులు గుర్తించి ఆమెను కెజిహెచ్ కు తరలించారు. భవ నగర్ వార్డులో చికిత్స పొందుతున్న వీరిలో అక్క సుశీల ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో మరణించింది. వరుసకు అక్క చెల్లెలు ఆయన ఇద్దరూ విషం సేవించడానికి గల అసలు కారణాలు తెలియనప్పటికీ, బంధువులు చెప్పిన దానిని బట్టి, వీరిద్దరికీ ఒక అన్నయ్య ఉన్నారు. ఆయన ఈ ఇద్దరితో గత కొంతకాలంగా మాట్లాడటం మానేశాడు. దీంతో వీరిద్దరూ తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లుగా వారు తెలిపారు. ఈ సంఘటనలో ఒకటైన చైతన్య నగర్ ఎం.వి.పి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా, మరొక సంఘటన ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. దీంతో రెండు స్టేషన్లలో కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేట్ స్కూల్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవరావుని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్స) రాష్ట్ర నాయకులు ఆదివారం విశాఖపట్నం ఆయన కార్యాయంలో కలిసి ప్రైవేట్ పాఠశాలల అనేక సమస్యలు ఆయనకు వివరించారు. ప్రధానంగా ఈ సంవత్సరంలో 10వ తరగతికి పెరిగిన సిలబస్‌లో హిందీ, సోషల్ స్టడీస్ సిలబస్ విద్యార్థులకు చాలా భారంగా ఉన్న దృష్ట్యా కుదించాలని, తల్లికి వందనం పథకం గవర్నమెంట్, ప్రైవేట్ బడులుకు రెండింటికి వర్తింపు చేయాలని, పాఠశాల గుర్తింపు రెన్యూవల్ గతంలో మాదిరిగానే 10 సం. లకు పొడిగించాలని, గత రెండు సంవత్సరాల నుండి ప్రైవేట్ బడుల్లో ఆర్‌టిఈ యాక్ట్ ద్వారా ఉచిత ప్రవేశాలు పొందిన వేలాది మంది విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని తదితర సమస్యలు ఆయనకు వివరించారు. ఆయన స్పందిస్తూ అన్ని సమస్యలు ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం చూపుతానని అన్నారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో అప్స నాయకులు వి.సుందరామ్, ఎం.జనార్ధన్, టి.సింహాచలం, పి.భాస్కరరావు, గణపతిరావు, శ్రీనివాస్, సత్యం, సత్యన్నారాయణ, రమేష్ నాయుడు తదితరున్నారు.

పౌరాణిక నాటకాలకు చేయూతనివ్వండి

- రేపటి తరానికి మన సంస్కృతిని అందివ్వండి

- బాదంగీర్ సాయి అందిస్తున్న కళా దీప్తిని కాపాడండి

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ప్రతి ఒక్కరూ పౌరాణిక నాటకాలకు చేయూత కావాలని కళాభారతి అధ్యక్షులు, ఎస్ఆర్‌కె ఇన్ఫ్రా ప్రాజెక్టు చైర్మన్ ఎం.ఎస్.ఎన్. రాజు ఆకాంక్షించారు. శ్రీ భానోదయ నాట్యమండలి (సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం కళాభారతి పద్మశ్రీ సురభి బాబ్జి కళా ప్రాంగణంలో భక్త ప్రహ్లాద నాటకం ప్రదర్శించారు. రంగసాయి నాటక సంఘం బాదంగీర్ సాయి కళాభారతి యాజమాన్యం సహకారంతో రంగసాయి మీడియా ఏర్పాటు చేసిన రెండవ రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ రేపటి తరానికి మన సంస్కృతిని అందివ్వాలన్నారు. బాదంగీర్ సాయి అందిస్తున్న కళా దీప్తిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భాదంగీర్ సాయి మాట్లాడుతూ ప్రేక్షకులు, పోషకులు, ప్రోత్సాహకులే రాజ పోషకులు గా నాటక రంగం మనుగడ సాగించాలని ఆశించారు. ప్రత్యేక అతిథులుగా కళాభారతి కార్యదర్శి రాంబాబు, ట్రస్టీలు మల్లికా మనోజ్, రామ్గోపాల్, ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఏజీఎం డి. నాగ రాజా రావు, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఎం.వీ. సుబ్రమణ్యం, సినీ దర్శకులు అకిరి సురేష్, రంగస్థల నటులు వర్రే నాంచారయ్య, సినీ రచయిత రవి బ్రహ్మ, రిటైర్డ్ ఏడిజే డాక్టర్ వీజే సుధాకర్, నటులు నిర్మాత డాక్టర్ హరగోపాల్ తదితరులు హాజరయ్యారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - ఆనందపురం: పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంపీడీవో ఎన్.అప్పలనాయుడు తెలిపారు. ఆనందపురం మండలంలో 8821 మందికి 5,97,92,000 రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీకి సర్వం సిద్ధమైందని ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు కూటమి ప్రభుత్వం పెంచిన పెంచిన నగదును 4 వేలు కలిపి మొత్తం 7 వేలు రూపాయలు లబ్ధిదారులకు జూలై 1 సోమవారం తెల్లవారు ఉదయం 6 గంటల నుండి అవ్వ తాతలకు అందచేస్తారని అన్నారు.

ఇందుకోసం సచివాలయంలో అన్ని రకాల కార్యదర్శులు సహాయకులకు పంపిణీ బాధ్యతను ప్రభుత్వం అప్పగించి ఒక్కొక్కరికి సుమారుగా 60 మందిని కేటాయించినట్లు మండల ఎంపీడీవో అప్పలనాయుడు తెలిపారు. అలాగే భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మొదటగా మండలంలో శిర్లపాలెం గ్రామంలో పింఛన్ల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

పెరిగిన పింఛన్ల పంపిణీతో లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు

టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నేడు పింఛన్ల పంపిణీతో లబ్ధిదారుల జీవితాల్లో పండగ కనిపిస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజలకు ధన్యావాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు అంశాలపై తొలి సంతకం చేశారు. నేటి నుంచి పెన్షన్ పండగ రాష్ట్రంలో మొదలు అవుతుందని పేర్కొన్నారు. వైసిపి నాయకులు 98 శాతం పథకాలు అందాయి అన్నారని, రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకున్నారన్నారు. జగన్‌కి ఆఖరి ఎన్నికలు అయ్యిపోయాయి అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతి వార్డులో పెన్షన్ పండుగ వాతావరణంలో కూటమి నేతలు నిర్వహిస్తారు అని చెప్పారు. నూట ఎనభై మూడు అన్న కాంటీన్లు సిద్ధం చేశామని అవి సెప్టెంబర్ నుంచి ప్రారంభిస్తాం అని తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అక్రమాలు మీద దృష్టి పెడతాం అని చెప్పారు. దక్షిణ నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ సితంరాజు సుధాకర్ మాట్లాడుతూ అస్సాం గణ పరిషత్‌లా వైసిపి అయి పోతుందని, ఓడినా జగన్ కడప నుంచి హెలికాప్టర్‌లో బెంగళూరు వెళ్లారని, దర్పం తగ్గించుకోలేదు అని అన్నారు. కూటమి మీద శాపాలు పెడుతున్నారని, ఏయు విసి ప్రసాద్ రెడ్డి రాజీనామా చేసారని, ఇక ఏసిఏ క్రికెట్ అసోసియేషన్‌ను ప్రక్షాళన చెయ్యాలన్నారు. కార్యదర్శి గోపి నాథ్ రెడ్డి క్రికెట్‌ను అడ్డు పెట్టుకుని ఆస్తులు అడ్డ గోలుగా సంపాదించారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి ఎర్నాగుల జగదీష్, దొన్ను దొర, పొడుగు కుమార్‌లు పాల్గొన్నారు.

హెచ్‌ఎం సన్యాసిరావు సేవలు మరువలేనివి

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ

విశాలాంధ్ర - ఆనందపురం: ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో సవాళ్లను అధిగమించి మంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొంది వృత్తి ధర్మాన్ని సక్రమంగా పాటించి కష్టించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు రావడం జరుగుతుందనేది పదవీ విరమణ చేసిన ప్రధానోపా ధ్యాయుడు రుత్తల సన్యాసిరావు నిరూపించారని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ అన్నారు. ఆదివారం మండలంలోని గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రుత్తల సన్యాసిరావు పదవీ విరమణ చేసిన సందర్భంగా జరిగిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రుత్తల సన్యాసిరావు తన సర్వీస్‌లో విద్యాభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని, జోన్ 1 ఆర్‌జెడి బి.విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు ఆర్.సన్యాసిరావు సేవలు ప్రశం సనీయమన్నారు. ఆయన సర్వీసులో విద్యాభివృద్ధికి ఎంతోగానో పాటుపడి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని తెలియజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన ఆర్.సన్యాసిరావు, కరుణా దంపతులను ముఖ్య అతిథులు, గ్రామ పెద్దలు, తోటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వపు విద్యార్థుల చేతుల మీదగా ఘనంగా సత్కరించి మెమొంటోలనుఅందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జి.శ్రీనివాసులు నాయుడు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంటుపల్లి మణిశంకర్ నాయుడు, స్థానిక సర్పంచ్ గంటా జగదీశ్వర్ రావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వెన్ని నారాయణరావు, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, మాజీ ఎంపీటీసీ గంటా అప్పలరాజు, మండల వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, ఏపీసీ సర్వ శిక్ష అభియాన్ బి.శ్రీనివాసరావు, డిసిఈబి సెక్రటరీ ఎం.వి కృష్ణకుమార్, పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయుడు సన్యాసరావు మాస్టారు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ నియోజక వర్గంగా దక్షిణం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జనసేన పార్టీ విశాఖ దక్షిణ నియోజక వర్గం నాయుకుడు, 32వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జనసేన పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశం అల్లిపురం, నేరెళ్ల కోనేరు జంక్షన్ వద్ద జరిగింది. ఈ సమావేశానికి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ను వెండి కిరీటం, రుద్రాక్షలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్పొరేటర్ కందుల నాగరాజుకు ధన్య వాదాలు తెలిపారు. తన గెలుపు నకు కృషి చేసిన ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు. ఏడాది లోపే ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తాం. పెండింగ్ సమస్యలు పరిష్కారం చేస్తాం అన్నారు. విశాఖలో ఉత్తమ నియోజక వర్గంగా దక్షిణం తీర్చిదిద్దుతాం అని పేర్కొన్నారు. కార్పొరేటర్ కందుల నాగ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజల కోసం ఎంతో కష్ట పడి కూటమి విజయానికి కృషి చేసిన పవన్ కళ్యాణ్ కి ధన్య వాదాలు తెలిపారు. దక్షిణ నియోజక వర్గం సమస్యలు మీద వంశీకి పూర్తి అవగాహన వుందన్నారు. ఓల్డ్ సిటీ గోల్డ్ సిటీ చేసే సత్తా వంశీ కృష్ణ కి వుందన్నారు. ఎమ్మెల్సీ పదవి త్యాగం చేసి ఎమ్మెల్యేగా వచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దక్షిణ నేత సీతంరాజు సుధాకర్, జనసేన నేత మన్యాల శ్రీనివాస్, దక్షిణ ఇంఛార్జి శివ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్‌లు ఉరుకూటి నారాయణ రావు, వసంత లక్ష్మి, చిన్న రెహమాన్, తెలుగు అర్జున్, మధుబాబు, జనసేన యువ నాయకులు కందుల కేదార్‌నాథ్, బద్రినాథ్, నాయకులు ఆంథోనీ, నాగేశ్వరరావు, జి.మోహనరావు, బి.అనురాధ, పీ.సునీల్, రాజు, రవి, బీజేపీ నేత మంత్రి సాధి వాహన్, ఎం.చిన్నయ్య పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాలను వెలికి తీసేందుకు ఏసీఏ ఒక వేదిక

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - పియం పాలెం: గ్రామీణ స్థాయిలో ఎంతో మంది ఆణిముత్యాలు ఉన్నారని అలాంటి వారిని వెలికి తీసేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఒక మంచి వేదికని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పీఎం పాలెంలోని డా. వైఎస్సార్ ఏసీఏ - వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) మూడవ సీజన్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్రీడల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది మంది ప్లేయర్లకు ఏపీఎల్ ఒక సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల నుంచి యువతను ప్రోత్స హించాలనేదే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అన్నారు. క్రీడాకారుల ను ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీఎల్ ద్వారా ఆంధ్ర క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకురావడమే ఏసీఏ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ ప్రెసిడెంట్ శరత్ చంద్రారెడ్డి, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంఛో ఫెర్రర్, ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్ , మాజీ ఎంపీ, బీసీసీఐ మాజీ ఉపా ధ్యక్షుడు గోకరాజు గంగరాజు, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణ బాబు,విశాఖపట్నం ఎంపీ ఎం. భరత్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జీవీఎంసీ మేయర్ జి. హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షునిగా అవకాశం కల్పించండి

కర్రోతు సత్యనారాయణ

విశాలాంధ్ర - ఆనందపురం: టీడీపీ మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని మాస్టర్ కర్రోతు సత్యనారాయణ కోరారు. తెలుగుదేశం పార్టీ పొడుగు పాలెం గ్రామంలో నివాసం ఉంటున్న ఆయన ఉపాధ్యాయుడిగా గిరిజన గ్రామాల్లో సుమారు 25 ఏళ్ల పాటు సేవలందించారు. హెచ్పీసీఎల్ ప్రాజెక్టులో (దత్తత గ్రామాల్లో) ఈయనను అంతా మాస్టర్ అని అంటారు. పార్టీ మారితే గాని ఆ నిధులు ఇవ్వమని బిల్లులు చేయమని వైకాపా నాయకులు నాటి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్‌రావు బలంగా చెప్పిన సరే పార్టీ కండువా మార్చుకోకుండా తెలుగుదేశం పార్టీకే సేవలందించారు. ఆనందపురంలో రెండు ఎంపీటీసీలు గెలిపించడంలో కీలకపాత్ర వహించి పార్టీ గెలుపునకు కృషి చేసిన సత్యనారాయణకు అవకాశం కల్పించమని శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ను కోరారు.

తాటితూరులో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి నియోజకవర్గం తాటితూరు హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ వార్షికోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ వారి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమం భీమిలి మండలం తాడితూరు గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 47 మంది వరకు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ యశీన్, సెక్రటరీ చింత నేతాజీ, తాటితూరు హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ వల్లంటీ శ్యామ్ సుందర్‌రావు పాల్గొని రక్త దానం చేసిన వారికి ధన్యవాదములు తెలిపారు.

ఆదిత్య హృదయం, సూర్య నమస్కారాలపై శిక్షణ



విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన పలువురు బాలబాలికలకు ఆదివారం ఉదయం ఆదిత్య హృదయం పఠనం, సూర్య నమస్కారాలపై శిక్షణ ఇచ్చారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ యోగా ట్రైనర్ దవరసింగి రాంబాబు మంత్ర సహిత, మంత్ర రహిత సూర్య నమస్కార ఆసనాలపై పిల్లలకు శిక్షణ ఇచ్చారు. అనంతరం పిల్లలు ఆరోగ్యంగా వుండేందుకు, విజయసాధనకు ఆదిత్య హృదయం పఠనంపై కూడా ఆయన శిక్షణ ఇచ్చారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు.

గ్యాస్ లీక్‌తో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి నిర్వాసిత కాలనీ వడ్లపూడిలో కర్రి నూకరాజు కుటుంబంతో సహా నివసిస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం తన భార్య వంట వండుతున్న సమయంలో గ్యాస్ లీక్ అయ్యి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో కుటుంబ సభ్యులు బయటకు వచ్చే అవకాశం లేక లోపల ఉండిపోయారు. స్థానికులు వెనక ఉన్న కిటికీ తొలగించి వారిని బయటకు తీశారు. ఇంటి నిండా వ్యాపిస్తున్న మంటలను స్థానికులు అదుపు చేసారు. అయితే వారి జీవనోపాధి అయిన మైక్ సెట్, సౌండ్ బాక్సు అగ్నికి ఆహుతి అయిపోవటంతో రోదించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ రెవిన్యూ, విద్యుత్ అధికారులకి సమాచారం అందించారు. బాధితులని పరామర్శించి తనవంతుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావలసినవి త్వరగా ఇప్పిస్తామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - మల్కాపురం: పూర్వ విద్యార్థులు కలయికతో పండగ వాతావరణం ఏర్పడింది. నగర వైసీపీ ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు నేతృత్వంలో 1986- 87 సంవత్సరం శ్రీహరిపురం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ సరగడం పత్నిరావు కోరికపై వీరందరూ కలిసి పత్నీ రావు నివాసంలో కేకులు కట్ చేసి అందరూ పంచుకొని కేరింతలు కొడుతూ ఒకరినొకరు పలకరించుకుంటూ వారి వారి యోగక్షేమాలను తెలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వీరిలో కోలాటి రామకృష్ణ, సమ్మిడి తాతాజీ, సీరం అప్పలరాజు, వద్దాది దుర్గాప్రసాద్, షేక్ కాశీం, కామేష్, ధర్మాల గోపిరెడ్డి, ధర్మాల శోభా రెడ్డి, నూకరాజు కామాడ నూకరాజు, చింతకాయల సురేష్, చిప్పల సత్యానందం, పోతురాజు, పడాల రాజు, పడాలని సూర్యనారాయణ, ప్రసాదు, టెక్కం రాజు, కోయిలాడ శ్రీను, పోలేటి సత్యనారాయణ పాల్గొన్నారు.